## జగన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యలమంచిలి ప్రవీణ్



**తిరుపతి, మేజర్ న్యూస్ :**
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం తాడేపల్లి లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్ కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజయవాడలోనే పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పుట్టినరోజు వేడుకలలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సభ్యుల రామకృష్ణారెడ్డితో కలసి ఎలమంచిలి ప్రవీణ్ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ బిషప్ కౌన్సిల్ అధ్యక్షులు బాలరాజు, కార్యదర్శి బిషప్ వానాల దేవిడ్ కోశాధికారి బిషప్ విక్టర్, బిషప్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.


# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

శుక్రవారం | 22 డిసెంబర్ 2023 | పేజీలు 10




పోటీ ప్రపంచంలో పిల్లలు ఉన్నత స్థానానికి

### ఎదగాలి అన్నదే
# జగనన్న ఆకాంక్ష

**- ట్యాబులు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:**
నేటిపోటీ ప్రపంచంలో పేదపిల్లలు సైతం సాంకేతికతను అందిపుచ్చుకొని ఉన్నత స్థానానికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న ఆకాంక్ష అని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం తరపున ఉచితంగా ట్యాబులను పంపిణీ చేసే కార్యక్రమం ఎంఈఓ రవి ఆధ్వర్యంలో గురువారం జరిగింది.ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి,జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి,సచివాలయ మండల కన్వీనర్ బొప్పన సోమశేఖర్,తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ పేదింటి పిల్లలు ...2లో...

### జస్టిస్ పున్నయ్య కమిషన్
# సిఫారసులు అమలెక్కడ?




**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**
పున్నయ్య కమిషన్ సిఫార్సుల మేరకు అంటరానితనం నిర్మూలన, దళిత గ్రామాల్లో ఎస్సీ ఎస్టీలు ఎదురు కుంటున్న అమానుష ఘటనలకు తావు లేకుండా వారికి, విద్యవ్యవస్థలో అధిక ప్రాధాన్యతకల్పించే దిశగా అవగాహన, మరియు శుభ్రత, తాగునీటి సౌకర్యాలు, వీధులు, వీధిలైట్లు, మట్టి రోడ్లకు సిసి రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, స్మశానం వాటికలు, వివక్ష కు కారణమైన, సంప్రదాయాలు, విడిపించి, అంటరానితనం బంధకాల నుండి, బానిస బ్రతుకులకు గురికాకుండా, గ్రామములో పెత్తందారీ తనం, ఆగ్రహ సన్నివేశాలకు లోను కాకుండా, ప్రజలకు పరిరక్షణ కల్పించే దిశగా సంబంధిత అధికారులు స్పందించి విజిలెన్స్ మరియు మానిటరీ కమిటీ మీటింగ్లు, ప్రతి నెల నిర్వహించాల్సి ఉండగా ఆ ఊసే లేని కారణంగా ప్రజాసంఘాలు నాయకులు స్పందించారు ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి...చిత్తూరు జిల్లాలోని పలమనేరురెవెన్యూ డివిజినల్ పరిధిలో గల చౌడేపల్లి మండలంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మరియు మారిటింగ్ కమిటీ సమావేశం నిర్వహించడం లేదు ,పలమనేరు రెవిన్యూ డివిజన్ పరిధిలో గల చౌడేపల్లి తాహాశిల్దార్లు ఈ సమావేశాన్ని ...2లో...

యువ గళం సభ సక్సెస్‌తో

# వైయస్సార్సీపీకి ఓటమి భయం

**- టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్**



**తిరుపతి, మేజర్ న్యూస్ :**
యువగళం నవశకం సభ సక్సెస్ కావడంతో అధికార వైసిపి పార్టీకి వణుకు పుట్టుకుందని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ చెప్పారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాన్, టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బాలకృష్ణ లను ఒకే వేదికపై చూసిన తర్వాత వైసిపి నాయకుల్లో భయం పుట్టుకుందన్నారు. యువగళం పాదయాత్ర ముగింపు కాదని, ఇది ఒక నూతన ...2లో...



## నగరి నియోజకవర్గంలో అంబరానంటిన జగన్ జన్మదిన వేడుకలు

**- వడమాల పేట నుంచి నగరి వరకు మంత్రి రోజా బైక్ ర్యాలీ**

**- రానున్న ఎన్నికల్లో జగన్ అన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రోజా సూచన**

**పుత్తూరు, మేజర్‌న్యూస్:**
రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నగరి నియోజకవర్గంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ...2లో...

# రవి నాయుడును అభినందించిన చంద్రబాబు

**- యువ గళం పాదయాత్ర సక్సెస్‌లో వాలంటీర్ల కోఆర్డినేటర్ రవి నాయుడే కీలకం**



**తిరుపతి, మేజర్‌న్యూస్:**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావడంతో అత్యంత కీలకంగా పనిచేసిన వాలంటీర్ల కో ఆర్డినేటర్ అనిమిని రవి నాయుడును యువగళం పాదయాత్ర ముగింపు సభలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పాదయాత్ర ప్రారంభము ఐనాటి నుండి వాలంటీర్లు అద్భుతంగా పనిచేశారని, వాలంటీర్లకు కోఆర్డినేటర్‌గా తాను చాలా కష్టపడ్డావని చంద్రబాబు అభినందించినట్లు రవి నాయుడు పేర్కొన్నారు.యువగళం పాదయాత్ర 226 రోజులు, 3132 కిలోమీటర్లు మేర జరిగింది ఈ పాదయాత్రలో వాలంటీర్లపై అనేక కేసులు నమోదు చేయడం అదేవిధంగా రవి నాయుడు పై అత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ కేసు కూడా నమోదు చేసినప్పటికీ ఎక్కడ భయపడక నారా లోకేష్ వెంట నడవడం జరిగింది. ఈ పాదయాత్రలో వాలంటీర్లు కీలక పాత్ర రవి నాయుడు నాయకత్వం వహించడం జరిగింది.

సూర్య
శుక్రవారం
22 డిసెంబర్2023

## యువ గళం సభ సక్సెస్‌తో ....

(మొదటిపేజీ తరువాయి)

నవ శకం ప్రారంభాన్ని సూచిస్తుంది అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి రాజభవనం తలుపులు బద్దలు కొట్టే వరకు సాగేయుద్ధం ఇది అని చెప్పారు. టిడిపి జనసేన పొత్తు చారిత్రాత్మకమని ఇప్పుడు ఏపీ ఇది ఎంతో అవసరం అన్నారు. టిడిపి జనసేన పుత్తు రెండు పార్టీల వ్యక్తిగత ప్రయోజనాలు కోసం ఏర్పాటు చేసుకుంది కాదని, ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం ఏర్పాటుచేసిన పొత్తు అని చెప్పారు. టిడిపి జనసేన పొత్తు పెట్టుకున్న రోజునే వైఎస్ఆర్ సీపీకి ఓటమి భయం ఏర్పడిందన్నారు. వైసిపి అరాచక ప్రభుత్వానికి మూడు నెలల్లో కూలిపోతుందని జోస్యం చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజలు 160 ఎమ్మెల్యే స్థానాలు 25 ఎంపీ స్థానాల్లో టిడిపి జనసేన అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు.పవన్ కళ్యాణ్ ఇతర టిడిపి నేతల సమక్షంలో తిరుపతిలో కానీ అమరావతిలో కానీ జరిగే సమావేశాల్లో పేర్కొన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ఏపీలో మార్పు అవసరమని, ఆ మార్పు తీసుకురావడానికి టిడిపి జనసేన ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. అనంతరం కాపు కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ టిడిపి సీనియర్ నేత ఊకా విజయ్ కుమార్ మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్ల వైసిపి పాలనలో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. వైసిపి పాలనపట్ల రాష్ట్ర ప్రజలంతా ఇప్పటికే తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని ఆ పార్టీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. 2024 ఎన్నికలలో టిడిపి జనసేన ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయ మని విజయ్ కుమార్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, టిడిపి బీసీ నాయకులు జగన్నాథం, రాజయ్య, నాగ ప్రతాప్ పాల్గొన్నారు.

## నగరి నియోజకవర్గంలో...

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి రోజా నిర్వహించారు. ఈ సందర్భంగా వనమాల పేటలోని పూడి క్రాస్ నుంచి వడమల పేట, పుత్తూరు మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించుకుంటూ నగరి టవర్ క్లాక్ వద్దకు చేరుకున్నారు ఇందులో భాగంగా ముందుగానే అప్పలాయగుంటలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి జగనన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలంటూ స్వామివారిని కోరుకున్నట్లు మంత్రి రోజా తెలిపారు అనంతరం బైక్ ర్యాలీలో కొత్తూరు పట్టణానికి చేరుకొని అంబేద్కర్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అంతకముందు పుత్తూరు బైపాస్ పున్నమి సర్కిల్లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసే నివాళు లర్పించారు అనంతరం పుత్తూరు అంబేద్కర్ సర్కిల్లోని పేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు తదనంతరం బైక్ ర్యాలీ నగరి పట్టణానికి చేరుకుంది ఇక్కడ జగనన్న జన్మ దినోత్సవ సందర్భంగా భారీ కేకును ఏర్పాటు చేసి కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు మంత్రి రోజా పంచిపెట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి రోజా మాట్లాడుతూ జగనన్న ప్రతి ఒక్కరికి అన్ని రకాలుగా న్యాయం చేకూర్చాలని దేనిన ప్రజల్లోకి తీసుకొని వెళ్లి రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత మనందరిపై ఉందని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నగర నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జస్టీస్ పున్నయ్య కమిషన్ సిఫారుస్సులు...

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటుకు ఎందుకు ఏర్పాటు చేయలేదని, ఎస్సీ ఎస్టీ సమస్యలను పరిష్కార దిశగా, ఆ వైపు తీసుకువెళ్లాలని సూచించారు, పలమనేరు రెవెన్యూ డివిజన్లో ఉన్నటువంటి మండలాలలో దళిత సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. అంటరానితనం ప్రాలదోలి, సమానత్వం పెంచే, స్వతంత్ర ప్రతిపత్తిని సాధించేందుకు, అవకాశమున్న ఈ ఎస్సీ ఎస్టీ మానిటరి కమిటీ మరియు విజిలెన్స్ కమిటీ సమావేశాలను నిర్వహించడంలో జిల్లాస్థాయి అధికారుల మరియు డివిజన్ స్థాయి అధికారుల,మండల స్థాయి అధికారుల నిర్లక్ష్యం దాగి ఉన్నట్లు తెలుస్తోంది, పున్నయ్య కమిషన్ సిఫారసులు మేరకు ప్రతి నెలలో విజిలెన్స్ మరియు మానిటరీ కమిటీ సమావేశాలు నిర్వహించాలని చెబుతున్నప్పటికీ నేడు సంబంధిత శాఖ అధికారులకు గుర్తు చేయాల్సిన పరిస్థితి నెలకొంది అని దళిత నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ తాహశీల్దార్ అధ్యక్షతన జరగాల్సిన ఈ సమావేశాలు కొనసాగింపులో, అధికారులు ముందుకు రాకపోవడం, దళితవాడల్లో జరపాల్సిన ఈ సమావేశాలను, దూరం చేయడమే అవుతుందని ఈ సమావేశాలు నిర్వహించకపోవడం విచారకరమని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండల పరిధిలో దళిత గ్రామాల్లో మానరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

### రాళ్ళబూదుగూరు సచివాలయంలో ఈవీఎంలపై అవగాహన కార్యక్రమం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:**



రాళ్ళబూదుగూరు గ్రామ సచివాలయంలో ఈవీఎం ల పై ప్రజలకు అవగాహన సదస్సు కల్పించారు ఈ అవగాహన రాబోయే ఎన్నికలలో ఓటు ఎలా నమోదు చేయాలి దాని పనితీరు ఓటు ఎలా ఉపయోగించాలి దాని ఉపయోగాలు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలు నాయకులు దగ్గర ఓటు ఎలా సద్వినియోగం చేసుకోవాలి దాని ఎలా ఉపయోగించాలి దాని పనితీరు ఎలా ఉంటుంది అనే వాటి మీద అవగాహన కల్పించి వారిచేత మాక్ ఓటింగ్ వేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ యోగానంద, వీఆర్వో రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సి వనిత, సుబ్రహ్మణ్యం రెడ్డి, వివిధ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పండుగలా జగనన్న జన్మదినం వేడుకలు

- నిరుపేద చిరు వ్యాపారస్తులకు ఉచితంగా 120 తోపుడు బండ్లు వితరణ
- జంగం కుల వృత్తులకు ఉచితంగా శంఖం, గంట వితరణ
- నాయి బ్రాహ్మణులుకు కుల వృత్తులకు ఉచితంగా వృత్తి పరికరాలు వితరణ
- నిరుపేదలకు ఉచితంగా బంకులు వితరణ
- టైలర్స్‌కు ఉచితంగా వృత్తి పరికరాలు వితరణ
- మార్కెట్లోని చిరు వ్యాపారస్తులకు ఉచితంగా గొడుగులు వితరణ

**శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి**





**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం నిరుపేద చిరు వ్యాపారస్తులకు ఉచితంగా 120 తోపుడు బండ్లు, జంగం కుల వృత్తులకు శంఖం, గంట, నాయి బ్రాహ్మణుల కుల వృత్తులకు వృత్తి పరికరాలు, నిరుపేదలకు బంకులు,టైలర్స్ కు వృత్తి పరికరాలు, మార్కెట్లోని చిరు వ్యాపారస్తులకు గొడుగులును ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, సిపాయి సుబ్రహ్మణ్యం పంపిణీ చేశారు, శ్రీకాళహస్తి పట్టణం జడ్పీ బాయ్స్ హై స్కూల్ లొ నియోజకవర్గానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి సేవా కార్యక్రమాలను చేశారు. ముందుగా బియ్యపు పవిత్ర రెడ్డి జగనన్న జన్మదినం సందర్భంగా ప్రభుత్వం తరఫున ఉచితంగా ట్యాబ్స్ అందుకుంటున్న 8వ తరగతి విద్యార్థులతో కలిసి జగనన్నకు జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముందుగా నా దైవ సమానులు జగనన్నకు జన్మదినం శుభాకాంక్షలు. శ్రీకాళహస్తి నియోజకవర్గం మొట్టమొదటగా జగనన్న జన్మదిన వేడుకలను 17 సంవత్సరాలు క్రితం మొదలుపెట్టామని నాటి నుండి నేటి వరకు ప్రతి పుట్టినరోజును ఒకదానికి మించి మరొకటిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఈరోజు శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని పలువురు నిరుపేదలకు సేవా కార్యక్రమాల ద్వారా వారి వృత్తి పరికరాలను అందజేయడం జరిగిందన్నారు. ఇందుకుగాను వారందరూ జగనన్నను నిండు మనస్సుతో ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, మిద్దెల హరి,జనార్ధన్ రావు పవర్, గుమ్మడి బాలకృష్ణయ్య,లోకేష్ యాదవ్, పగడాల రాజు, ఉన్నం వాసు నాయుడు, బర్రి హేమబుషాన్ రెడ్డి, ముత్యాల పార్థసారథి, చిట్టి వేలు జయ గోపాల్, చంద్రయ్య నాయుడు, రత్నం రెడ్డి, నందా, లక్ష్మీపతి ,పటాన్ ఫరీద్, శ్రీవారి సురేష్ ,చందమామల కోటయ్య, గోపాల్, వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, మధు రెడ్డి, దామోదర్ రెడ్డి, భరత్ రెడ్డి, కొండలి రమేష్, హంస మనోహర్, శివకుమార్ యాదవ్, పసల కృష్ణయ్య, సుబ్బరాయుడు, యుగంధర్ రెడ్డి, మునిరెడ్డి మరియు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## పోటీ ప్రపంచంలో పిల్లలు ఉన్నత స్థానానికి ...

(మొదటిపేజీ తరువాయి)

అంతర్జాతీయ వేదికపై తమ సత్తాచాటాలన్న సీఎం జగన్ లక్ష్యం మేరకు రూ.620 కోట్ల వ్యయంతో బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ గల 4,34,185 ట్యాబ్స్‌ను రాష్ట్రంలోని 9,424 పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో ప్రతి ఇంటిలో ఉన్న పిల్లలంతా మన భవిష్యతని,వీరంతా మన వెలుగులని,వీరంతా మన తరువాత కూడా మన రాష్ట్ర భవిష్యత్ నిలిపే మన వారసులని అన్నారు.వీరి భవిష్యత్ గురించి ఆలోచించి,మన రాష్ట్రంలో ఉన్న పిల్లలు పోటీ ప్రపంచంతో గెలవాలని,విద్యారంగంలో సీఎం జగన్ వేసిన ప్రతి అడుగు కూడా ఒక విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయని తెలిపారు.అందులో భాగంగానే వరుసగా రెండో ఏడాది ఈ రోజు ప్రభుత్వ బడుల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇస్తున్నామని చెప్పారు.రూ.17,500 ట్యాబ్ లలో, 15,500 విలువైన బైజూస్ కంటెంట్ వేసి ఇస్తున్నామన్నారు.పిల్లలకు అవసరమైన బైజూస్ కంటెంట్‌ను ఆఫ్‌లైన్ సైట్‌లో పని చేసేలా అప్‌లోడ్ చేసి ఇస్తున్నామని,ప్రతి పిల్లాడికి పాఠాలు సులభంగా అర్థమయ్యేలా ఈ ట్యాబ్‌లు ఉపయోగపడుతున్నాయని స్పష్టం చేశారు.దేశంలో ఏ ప్రభుత్వం కూడా పేదలకు ఈ స్థాయిలో ఖర్చుచేయలేదని ఖర్చు చేసే ప్రతీ రూపాయి భావితరాల కోసమే అని పేర్కొన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు మంచి చెడులను ఆలోచించాలని,దుష్ప్రచారాలను నమ్మవద్దని కోరారు.తదనంతరం ఎనిమిదవ తరగతి చదువుకుంటున్న 119 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ట్యాబులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు కోఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ, వ్యవసాయ మండల సలహా సంఘం చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి,సురుటపల్లి ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు మునివేలు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంశి రెడ్డి,ప్రభుత్వ ఆసుపత్రి సలహా సంగం సభ్యులు గోవిందస్వామి,ఎంపీటీసీలు సరవన,బాలయ్య, సర్పంచు రవి రెడ్డి,శేఖర్,వైఎస్ఆర్సిపి నాయకులు గురునాథం, రమణ, శ్రీధర్ రెడ్డి, సన్నాసయ్య,రాబర్ట్,పునీత్ కుమార్, రాబిన్, ఎంఈఓ టు ఉష, పాఠశాల హెచ్ఎం భారతి, ఉపాధ్యాయులు వెంకటరామరాజు,పాండురంగయ్య, వెంకటేశులు,రఫీ, కుమార్, బాలాజీ, శ్రీదేవి, సురేఖ, పిఈటి మురళి పలువురు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:**

రామచంద్రాపురం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి భారీ కేకును కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఢిల్లీ భాను కుమార్ రెడ్డి, వైయస్సార్ సిపి మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచులు మురగయ్య గణపతి రెడ్డి డివిజన్ అధ్యక్షులు వెంకటరెడ్డి భాస్కర్ రెడ్డి చిట్టిబాబు నాయుడు ఎంపీటీసీలు రాజేష్ చంద్రశేఖర్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు భాస్కర్ యాదవ్ పుష్పకాంత్ రెడ్డి మురళి యోగానంద రెడ్డి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ఆగని అంగన్వాడీల పోరు

**- ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా సమ్మె విరమించేదేలేదు**
**- పదవ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె పదవ రోజు కొనసాగుతుంది. కనీస వేతనం, గ్రాట్యూటీ, ఫించన్ మినీ అంగన్వాడీలను మెయిన్‌గా గుర్తించాలని తదితర డిమాండ్లతో అంగన్వాడీలు ఆందోళన చేపట్టారు. వివిధ రూపాల్లో నిరసనలు చేస్తున్నప్పటికి ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తూ నామమాత్రపు చర్చలతో కాలయాపన చేస్తుందని అంగన్వాడీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎం జగన్ అంగన్వాడీ, సహాయకులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా భిక్షాగాళ్లుగా మార్చారని వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆధ్వర్యంలో అంగన్వాడీలు, హెల్పర్స్ బిక్షాటన చేపట్టారు. వేద రూపాల్లో నిరసన తెలుపుతున్నారు. 10 రోజు చంద్రగిరి బాలికల కళాశాల ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ 10 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు సమస్యలపై పోరాడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. రాష్ట్రంలో జరిగే ప్రతి కార్యక్రమంలో తమను బానిసలుగా వాడుకుంటూ వెట్టిచాకిరి చేయిస్తున్నారని వాపోయారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు అంగన్వాడి వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం స్పందించి అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలి



**పలమనేరు, మేజర్‌న్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డివి మునిరత్నం, వేలాయుధం, డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మె పదవ రోజులో భాగంగా గురువారం సమ్మెకు సంఘీభావం తెలుపుతూ ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పది రోజుల నుండి డిమాండ్ల సాధన కోసం చేస్తున్న పోరాటానికి ప్రభుత్వం ఇంతవరకు స్పందించుకోవడం సరికాదన్నారు. సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యుటీ ఇవ్వాలని ఆదేశించినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు పెడచెవిన పెడుతున్నాయో బహిరంగ ప్రకటన చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిగట్టుకొని నిత్యవసర సరుకులు విపరీతంగా పెంచడంతో చాలీచాలిని వేతనాలతో అంగన్వాడీలు ఎలా కుటుంబాలు పోషించాలో అర్థం చేసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం మినీ అంగన్వాడీలను మీ నంగనవాడీలుగా మార్చినట్టే ఆంధ్రలో కూడా రూపాంతరం చెందాలన్నారు. అంగన్వాడీల హక్కులను హరించకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్లను ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మనీ, రవికుమార్, ఆనంద, పార్థసారథి పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు మోతపై

# శ్రీకాళహస్తి ఏడీ ఆఫీస వద్ద బిజెపి మహా ధర్నా

**- బిజెపి నేత కోలా ఆనంద్**





**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆదేశాలు మేరకు గురువారం శ్రీకాళహస్తి విద్యుత్ శాఖ ఏడీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీకాళహస్తి నియోజకవర్గం కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు నుంచి అత్యధిక సంఖ్యలో బీజేపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, అధిక బాదుడు కరెంటు బిల్లులు భాదితులు తదితరులు ధర్నాలో పాల్గొని వైసీపీ ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీల భారాన్ని వెంటనే రద్దు చేయాలని కార్యకర్తలు నినాదాలతో హెూరెత్తించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం దారుణంగా వారి నాలుగున్నర సంవత్సరం కాలంలో 8 సార్లు విద్యుత్ చార్జీలను భారీ మొత్తంలో పెంచి పేదలకు తీరని అన్యాయం జరిగిందని, అందువలన పేదలు అప్పులుపాలు అవుతున్నారని కోలా ఆనంద్ వైసీపీ ప్రభుత్వాన్ని నిలదీశారు. విద్యుత్ చార్జీల బాదుడు వలన ప్రజలపై 1,723 కోట్ల భారం అదనంగా పడిందన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై బీజేపీ తిరుగులేని పోరాటం చేయడం జరుగుతుందని రాష్ట్ర వైసీపీ ప్రభుత్వాన్ని కోలా ఆనంద్ హెచ్చరించారు. తదుపరి కార్యకర్తల సమూహంతో విద్యుత్ శాఖ అధికారులకు మెమోరండం సమర్పించారు.

ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గం కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, జిల్లా అధ్యక్షులు చంద్రప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంద్రిగ ఉమ, జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.డి. బాలాజీ, ఛానగణం శైలజ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, కునాటి నాగరాజు, ధర్మారెడ్డి బొబ్బిలి రెడ్డి, వేదం కృష్ణయ్య, మండల ఇంచార్జిలు కుప్ప ప్రసాద్, మెండు బాల గురవయ్య యాదవ్, సెంజిగరం వెంకటరమణయ్య, సొట్ట సుకుమార్, వేముల తిరుపాల్ నాయుడు, మల్లికమ్మ, సుశీలమ్మ, పేరుబోయిన ధర్మయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శిలు మద్దు వాసుయాదవ్, కోనేటి అయ్యప్ప, ఆర్కాడు వంశీ, కందాటి మునిరాజ, మోదుగుల నాగరాజు, పోలి సత్యనారాయణ, ఈడూరు సురేష్, గుండ్రజుకుప్పం సుబ్రమణ్యం, సుబ్రమణ్యం రాయల్, దాము రాయల్, గునకల వెంకటసుబ్బయ్య, మండల ఉపాధ్యక్షులు కంద్రిగ యతేంద్ర రెడ్డి, జాన్ మధుకర్, కొండ సురేఖ, లింగాబత్తిన గోపాల్, కన్నా వెంకటేస్వర్లు, పెద్దపాలెం రవి అచ్చారి, మన్నసముద్రం చెంగల్రాయ రెడ్డి, ఆవుల రాజశేఖర్ రెడ్డి, యతీశ్, మార్థాల రమేష్, పగడాల ప్రతాప్, కలపాటి మోహన్, సుధాకర్, తిరువిధుల రాజా నరసింహన్, రవీంద్రన్, గంగారాం, కందాటి సుబ్బరామిరెడ్డి, కోట వెంకటేష్, సాయి, వినోద్, పెన్నలపాడు శివ, పూడి దొర బాబు,తానికొండ్ల భరత్ కుమార్ నాయుడు, సజ్జ హరీష్, హరీష్ రెడ్డి, సాయి, సంజీవ్, పునీత్, ఢిల్లీ, అస్సలాం, మురళి, మణి, రవి రాయల్, షేక్ అబ్దుల్లా, ప్రదీప్, చెందు, నాని, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు జీవించాలని చిరకాలం ముఖ్యమంత్రిగా ఉండాలని పలువురు ఆకాంక్షిస్తూ గురువారం సీఎం జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష, సీమ జిల్లాల మైనార్టీ సెల్ ఇంచార్జ్ ఫక్రుద్దీన్ షరీఫ్ ఆధ్వర్యంలో దివంగత రాజన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. మండల కార్యాలయంలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అలాగే బోయకొండ ఆలయ డైరెక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో బస్టాండులో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లలిత, కౌన్సిలర్లు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించిన జెవివి



**భైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను గురువారం నిర్వహించడం జరిగింది. ఈ పోటీ పరీక్షలో గవర్నమెంట్ స్కూల్ విభాగంలో ఏపీ గురుకుల పాఠశాల కమ్మనపల్లి మొదటి మరియు రెండవ స్థానంలో నిలువగా, మూడవ స్థానం ఏపీ మోడల్ స్కూల్ కైవసం చేసుకుంది. ప్రైవేట్ స్కూల్ విభాగంలో అగస్తీ పబ్లిక్ స్కూల్ మొదటి స్థానంలో నిలిచింది. విజేతలకు మండల విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం , బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథయ్య , జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గిరిధర్ మూర్తి చేతుల మీదుగా బహుమతులను పంపిణీ చేయడం జరిగింది. ఈ మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు శశి కుమార్ ప్రధాన కార్యదర్శి గౌస్ బాషా జెవివి సభ్యులు తిరుమలేష్, చంద్ర, సుల్తాన్, నాగరాజు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందాలంటే జగనే కావాలి వైసిపి



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం ముద్దుమూడిలో ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు వయ్యాల కృష్ణారెడ్డి పాల్గొన్నారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటున్నారని తెలియజేశారు, వివిధ పథకాలు ద్వారా ప్రజలకు మంచి చేయడం అనేది చాలా ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రవి, శేఖర్ బాబు, మామిళ్ళపల్లి వెంకటేశ్వర్లు నాయుడు, గురునాథం, మురళి, గ్రామ వాలంటీర్లు సెక్రటరీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని వినతి



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం తహసిల్దార్ కార్యాలయంలో గురువారం జనసేన నాయకులు ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించేందుకు కళాశాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని జనసేన నాయకులు ఈ సందర్భంగా ఆర్డీవోకు విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారులకు తెలియజేసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆర్డీవో హామీ ఇచ్చినట్లు జనసైనికులు తెలిపారు.

## కుప్పంలో ఘనంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పుట్టినరోజు వేడుకలు



**కుప్పం,మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్ సీపీ నేతలు కుప్పంలో ఘనంగా నిర్వహించారు. కుప్పం ఇంఛార్జి, ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భారీ కేకు కట్ చేసి అభిమానులకు పంచారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**చిరు వ్యాపారులకు పాసులు పంపుణీ :** కుప్పం మున్సిపాలిటీలో చిరు వ్యాపారులకు గురువారం ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుదీర్‌లు పాసులు పంపిణీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని చిరు వ్యాపారులు మున్సిపాలిటీకి దినసరి గేటు కట్టేవారు. రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి చిరు వ్యాపారులు చెల్లించే దినసరి గేటును మొత్తం చెల్లించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులు ఎంపీ, ఎమ్మెల్సీ లకు కృతజ్ఞతలు తెలియచేశారు.

సూర్య

శుక్రవారం
22 డిసెంబర్ 2023

## విద్యార్థులకు ట్యాబులు పంపిణీ


కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచ్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** విద్యార్థులకు ట్యాబులను వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక విజ్ఞాన పట్ల అవగాహన పెంచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శిల్ప, వైసీపీ రాష్ట్ర కార్యదర్శులు బండి గోవర్ధన్ రెడ్డి, బట్టే సుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శి బండి హేమ సుందర్ రెడ్డి, నాయకులు రామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్లిష్టమైన లెక్కలు వేద గణితంతో సులభం




**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** క్లిష్టమైన లెక్కలు వేద గణితంతో సులభంగా చేయవచ్చని వెదురకుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత విభాగాధిపతి డాక్టర్ ఎస్.రుష్మ పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ధనంజయ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా, విద్యార్థులకు వేద గణితం పై వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రుష్మ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో గణితం చాలా కీలకమని, వేద గణితంలోని సులభ సూత్రాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం డాక్టర్ ధనంజయ రెడ్డి మాట్లాడుతూ గణితం మానవ జీవితాలను ప్రభావితం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బాల సుబ్రమణ్యం ఆచారి.లత, హరిబాబు, శివరామకృష్ణ, ప్రసాద్, లావణ్య, భార్గవి, జేకేసి మెంటర్.లోకేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్ బర్త్‌డే వేడుకలను ఎమ్మెల్యే అనుచరులు, వ్యతిరేకులు వేర్వేరుగా నిర్వహించారు



**పిచ్చాటూరు, మేజర్ న్యూస్:** సీఎం జగన్ బర్త్డే వేడుకలను గురువారం స్థానిక వైయస్సార్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే తో పాటు ఆయన అనుచరులు, ఎమ్మెల్యే వ్యతిరేకులు వేర్వేరుగా రెండు శిబిరాలుగా వి డి పోయి ఒకరి తరువాత ఒకరు నిర్వహించారు. రెండు శిబిరాల వారు బర్త్డే కేక్ కట్ చే సి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మొదటగా ఎమ్మెల్యే ఆదిమూలం తన అనుచర వర్గమైన మండల పార్టీ ప్రెసిడెంట్ చలపతి రాజు రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ నాయుడు ల బృందంతో కలిసి వేడుకలు చేసుకోగా అనంతరం గంట తర్వాత ఎమ్మెల్యే వ్యతిరేకవర్గం అయిన ఎంపీపీ భర్త సింగల్ విండో ప్రెసిడెంట్ హరిచంద్ర రెడ్డి సర్పంచులు రోసి రెడ్డి, భూపతి నాయుడు ల బృందంతో కలిసి వేడుకలు నిర్వహించుకున్నారు. దీంతో వైసీపీలోని వర్గ విభేదాలు బహిర్గతం కావడంతోపాటు తారాస్థాయికి చేరుకున్నాయి.

# పండుగ వాతావరణంలో సీఎం జన్మదిన వేడుకలు

**- మండల కేంద్రాల్లో కేక్ కటింగ్‌లు.. విరివిగా అన్నదాన కార్యక్రమాలు**
**- ప్రజాసంక్షేమాభివృద్ధి దార్శినికుడు సీఎం జగన్ - తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమాభివృద్ధికి కృషి చేసిన దార్శినికుడని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి నాలుగున్నరేళ్లుగా పాలన సాగిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ఆయనకు అండగా ఉందామని పిలుపునిచ్చారు. సీఎం జగన్ జన్మదినోత్సవాన్ని నేడు తెలుగు ప్రజలు పండువగా జరుపుకుంటున్నారని తెలిపారు. గురువారం చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో సంబరాలు అంబరాన్నంటాయి. ముందుగా పాకాల మండలం ఊట్లవారిపల్లిలో కొలువుదీరిన శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో సీఎం జగన్మోహన్ పేరిట అర్చన చేయించారు. జగనన్నే మళ్లీ సీఎం కావాలని, ప్రజా నాయకుడు నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని ప్రార్థించారు. చంద్రగిరిలో టవర్ క్లాక్ వద్ద సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. తుడా ఛైర్మెన్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. జై జగనన్నా అంటూ నినాదాలతో హోరెత్తించారు. అన్నదాన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాణసంచా పేలుళ్లతో సంబరాలు జరుకన్నారు.

**తిరుపతి రూరల్‌లో..**
తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల ఆనందోత్సాహాలతో పండుగ వాతావరణం నెలకొంది.

కేక్ కట్ చేసిన మోహిత్ రెడ్డి నాయకులు తినిపించారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలువురు పెద్దలు ప్రజా నాయకుడు సీఎం జగన్ చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. పలువరు ప్రజలు, మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని అభిమానాన్ని చాటుకున్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**చౌడేపల్లి(మేజర్ న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదినం సందర్భంగా చౌడేపల్లి బస్టాండ్ నందు 52 కేజీల కేక్ కట్ చేసి అదేవిధంగా సుమారు 1000 మందికి అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చౌడేపల్లి ఎంపీపీ గాజుల రామ్మూర్తి జడ్పిటిసి దామోదర్ రాజుమాజీ బోయకొండ ఆలయ కమిటీ ఛైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ మండల పార్టీ అధ్యక్షులు అంజి బాబు మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి నరసింహారెడ్డి యాదవ్ పిఎసిఎస్ అధ్యక్షులు రవిచంద్ర రెడ్డి మాజీ ఎంపీపీ రెడ్డి ప్రకాష్ మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ విజయ వాణి ప్రింటర్స్ అధినేత సుధాకర్ మూర్తి రాజంపేట చిత్తూరు వైఎస్ఆర్సిపి యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిద్దింటి కిషోర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## సోషియల్ మీడియా సభ్యులకు ఐడెంటిటీ కార్డులు పంపిణీ



**కుప్పం,మేజర్ న్యూస్:** సోషియల్ మీడియా జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్ రాజు కు చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ ఐడెంటిటీ కార్డులు పంపిణీ చేసారు.కుప్పం నియోజకవర్గం సోషియల్ మీడియా విభాగం లోని వివిధ హోదాల్లో పని చేస్తున్న సోషియల్ మీడియా ప్రతినిధుల కు ఐడెంటిటీ కార్డులు అందజేశారు. కుప్పం నియోజకవర్గం లో సోషియల్ మీడియా లో చురుకుకా పనిచేస్తున్న అందరిని గుర్తించి వారికి కూడా గుర్తింపు కార్డులు అందజేస్తామని , త్వరలోనే కుప్పం నియోజకవర్గం స్థాయిలో సోషియల్ మీడియా ఆత్మీయ సమావేశం జరుపుతామని జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్ రాజు తెలియజేశారు.గుర్తింపు కార్డులు జగన్ మోహన్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా అందజేయడం ఆనందంగా ఉందని తెలియజేశారు.

## ఘనంగా డి కే బాద్రి నారాయణ జన్మదిన వేడుకలు



చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్. మాజీ ఎంపీ, టీటీడీ మాజీ ఛైర్మన్, ప్రముఖ పారిశ్రామిక వేత్త డి కే అధికేసవులు సోదరుడు డి కే బద్రి నారాయణ జన్మదిన వేడుకలు నగరం లోని స్థానిక బి వి రెడ్డి కాలనీ నందు గల ఆయన స్వగృహంలో అభిమానులు, స్నేహితులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన వేడుకలకు జి జే యం చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ గురజాల చెన్నకేశవ నాయుడు పాల్గొని బద్రి నారాయణ కు జన్మదిన శుభా కాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమం లో తెలుగదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో
## కిందకి వేలాడుతున్న విద్యుత్ తీగలు

**చౌడేపల్లి(మేజర్ న్యూస్)** మండలం లో శెట్టిపేట రెవిన్యూ పరిది లో శెట్టిపేట నుండి చారాల మార్గమద్య లో దానన్న నేరేడు మాను పరిసర ప్రాంతం లో రోడ్డు ప్రక్కనే విద్యుత్ స్థంబానికి విద్యుత్ వైర్లు విప్పి క్రిందపడేశారు.అందులో విద్యుత్ సరఫరా ఉందా?లేదా అని ఎవరూ పట్టించుకోక పోయినా ఇందులో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం నిండుగా కనబడుతుంది.ఒక వేళ విద్యుత్ సరఫరా ఉంటే అటుగా ఎవరైనా వెళ్తే పరిస్థితి ఊహించండి.ఏదైనా ప్రమాదం జరిగితే అప్పుడు మేలుకుంటారా? కావున వెంటనే సంబందిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.





## "మీచౌంగ్ తుఫాను వరద బాధితులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం"


తుఫాన్ బాయితులకు ఆర్థిక సహాయం చేస్తున్న వైసీపీ నేతలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనల మేరకు 28వ, 29వ వార్డు నందుగల బృందావన కాలనీ, జీకే రెడ్డి కాలనీ ప్రాంత వరద బాధితులకు ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ నేతలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ జ్ఞానాంబవారి మధు, రెడ్డిపల్లి మురళి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు తలపా దామోదరం రెడ్డి, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీలకు సంఘీభావం తెలుపుతూ ఆర్థిక సాయం అందించిన టిడిపి నాయకులు

**పిచ్చాటూరు, మేజర్ న్యూస్:** పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద పదవ రోజైన గురువారం కూడా అంగన్వాడీల సమ్మె కొనసాగింది. ధర్నా లో పాల్గొంటున్న అంగన్వాడీలకు టిడిపి నాయకులు సంఘీభావం తెలుపుతూ ధర్నా నిర్వహణ ఖర్చులకోసం ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలిచ్చే ఆవును వదులుకొని తన్నే దున్నపోతును పట్టుకున్న చందంగా రాష్ట్ర పరిస్థితి మారిందని ఒక్క అవకాశం ఇవ్వాలంటూ అన్ని వర్గాలను ఆదుకుంటానని మోసపు మాటలు చెప్పిన జగన్ అంగన్వాడీలకు కూడా తెలంగాణ కన్నా అదనంగా వెయ్యి ఇస్తానని నమ్మించి మోసం చేశారని మాట తప్పడం మడమ తిప్పడం ఆయనకే చెల్లిందని వీటన్నిటికీ బుద్ధి చెప్పాలంటే 2024 ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు గల్లంతయితేనే తగిన శాస్తి జరిగినట్లని హితవు పలికారు అనంతరం అంగన్వాడీల తో పాటు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్లకు మాజీ టిడిపి మండల పార్టీ ప్రెసిడెంట్ రామచంద్ర రాజు 2500 రూపాయలు అందించగా ఎస్సీ సెల్ టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎస్ రవి 1116 రూపాయలు లు ఆర్థిక సాయం అందించారు. అంగన్వాడీల సమ్మె కార్యక్రమంలో ఆ సంఘం యూనియన్ నాయకులు, పి చ్చాటూరు , నాగలాపురం, నారాయణవనం, కె వి బి పురం మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## చెకుముకి మండల స్థాయి పరీక్షల్లో శ్రీ లక్ష్మీనరసింహ పాఠశాల మొదటి స్థానం




**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** మండల స్థాయిలో జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో శ్రీ లక్ష్మీనరసింహ పాఠశాల మొదటి స్థానం కైవసం చేసుకున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్ మనోజ్ కుమార్ తెలిపారు. కార్వేటి నగరం జిల్లా పరిషత్ బాలికలఉన్నత పాఠశాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయత్రి దేవి మాట్లాడుతూ ఈ చెకుముకి పరీక్షల్లో విద్యార్థులు పాల్గొని విజేతలుగా నిలవడం మా పాఠశాలకు గర్వకారణం అని చెప్పారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ఎంఈఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ మూఢనమ్మకాలను నిర్మూలించి సమ సమాజ నిర్మాతలుగా విద్యార్థులు రాణించాలని అలాగే ఎంఈఓ 2 మనోజ్ పాల్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న జ్ఞానాన్ని వెలికి తీసే ఈ పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలిచిన వారందరికీ బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ పరీక్షలు మీద ఆసక్తి పెంపొందించడం కొరకు ఏ పరీక్షలు నిర్వహించడం ప్రతి సంవత్సరం జరుగుతూ ఉంది అని తెలియజేశారు. మొదటి బహుమతి శ్రీ లక్ష్మీనరసింహ, బాలికల ఉన్నత పాఠశాల, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేఎంపురం, జన విజ్ఞాన వేదిక మండల కార్యదర్శి శేఖర్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు గురుమూర్తి వెంకటరత్నం గుర్రప్ప, దిలీప్ కుమార్, మహేశ్వర రాజు, ప్రవేట్ కళాశాల డైరెక్టర్లు వెంకటేష్ ధనంజయ రెడ్డి పురుషోత్తం ఉపాధ్యాయులు పాల్గొన్నారు విజేతలకు బహుమతులు ప్రధాన చేశారు.

### శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో
## పాలక మండలి సమావేశం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**
కార్వేటినగరం మేజర్ పంచాయతీ కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో పాలకమండలి సమావేశం గురు వారం జరిగింది. ఈ సమావేశంలో పాలకమండలి అధ్యక్షులు కేశవరెడ్డి అధ్యక్షుడు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు జరుగు సమయాలలో మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాలలో ఎవరెవరు నిర్వహిస్తారో వివరాలు చెప్పాలన్నారు. ఉన్న ఉభయదారితోపాటు కొత్తగా చేర దలచిన తగు రసీదు పొంది, శాశ్విత ఉభయదారులుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారి కృష్ణ నాయక్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అబీష్టద మృత్యుంజయ స్వామిని దర్శించుకున్న సుప్రికోర్టు జడ్జి

**చౌడేపల్లి, మేజర్న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం అబీష్టద మృత్యుంజయ స్వామి వారిని గౌరవ సుప్రింకోర్టు న్యాయమూర్తి జస్టీస్ సరస వెంకటనారాయణ భట్టి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఈయనకు వేదపండితులు పూర్ణకుంభంతో ఆయల మర్యాదలతో స్వాగతం పలికారు. ఈయన భారతదేశ సుప్రీంకోర్టు న్యాయమూర్తి . ఆయన కేరళ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి గా అతను కేరళ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా మరియు కేరళ హైకోర్టు మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా కూడా పనిచేశారు.



# మహిళా శక్తికి ఎదురులేదు..పదోరోజుకు అంగన్వాడీలు సమ్మె

### - మద్దతు తెలిపిన ఎల్ఐసీ - సీఎం పుట్టినరోజు మానవహారంతో నిరసన

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**
శ్రీకాళహస్తి నియోజకవర్గం అంగన్వాడీలు తమ న్యాయపరమైన డిమాండ్లు సాధన కోసం శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు, ఐఎఫ్టీయూ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల అంగన్వాడీ నాయకులు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం పదోరోజుకు చేరుకుంది. సీఐటీయూ అనుబంధ ఎల్ఐసీ యూనియన్ నాయకులు అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఎల్ఐసీ యూనియన్ కార్యదర్శి సురేష్ బాబు, అధ్యక్షులు సాయి సంయుక్తంగా మాట్లాడుతూ అంగన్వాడీలు తమ డిమాండ్ల సాధన కోసం విధులను, కుటుంబాలను పక్కన పెట్టి పది రోజులుగా సమ్మెలో పాల్గొని పోరాటం సాగించడం అభినందనీయమన్నారు. అంగన్వాడీల సమ్మెకు అన్ని కార్మికుల సంఘాల నాయకుల మద్దతు ఉంటుందనీ, ప్రభుత్వం దిగొచ్చేవరకు అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. కాలానుగుణంగా పెరుగుతున్న నిత్యావసర ధరలకు, అంగన్వాడీల వేతనాలకు ఏం మాత్రం పోలికే లేదన్నారు. అంగన్వాడీలకు ఉద్యోగ, ఆరోగ్య, జీవిత భద్రత కల్పించేలా ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు. పెన్షన్ సౌకర్యంతో పాటు, గ్రాట్యుటీ కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్త్రీ శక్తి తలుచుకుంటే సాధ్యం కానిది ఏది లేదనీ, ప్రభుత్వం దిగిరాక తప్పదని స్పష్టం చేశారు. అనంతరం అంగన్వాడీలు ర్యాలీగా వెళ్లి, ఏపీ సీడ్స్ సర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఓవైపు తాము పొట్ట చేత పట్టుకొని 'న్యాయం చేయండి జగనన్నా' అంటూ గుండెలు బాదుకుంటుంట్టే ముఖ్యమంత్రి జన్మదిన సంబరాల్లో



మునిగితేలుతుండడం సిగ్గుచేట అంగన్వాడీలు మండిపడ్డారు. అంగన్వాడిల అన్ని డిమాండ్లను పరిష్కరించేంతవరకు సమ్మె నిరవధికంగా కొనసాగుతుందంటూ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎల్ఐసి యూనియన్ నాయకులు గోపీనాథ్, జహంగీర్, కృష్ణమూర్తి, సీఐటీయూ నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గంధం మణి, రాపూరు సుబ్రమణ్యం, సంక్రాంతి వెంకటయ్య, రేవతి, పుష్ప, సౌజన్య, సక్కుభాయమ్మ, స్వర్ణ, రాజా తదితరులు పాల్గొన్నారు.

## మన పిల్లలు గ్లోబుల్ సిటిజన్స్ కావాలి

**: ఎంపీపీ లతా బాలాజీ**



**కార్వేటినగరం, మేజర్న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న రాజా కుమారస్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూనే భారతదేశ చరిత్రలోనే విద్యార్థుల అభ్యున్నతికి పరితపిస్తూ ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాల దైవ మైనటువంటి జననేత మన ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అనంతరం స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని, ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య అందిస్తున్నామని, ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవడానికి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ మురళి, మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్ ,మనోజ్ కుమార్, ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి మండల కన్వీనర్ శేఖర్ రాజు ఉపాధ్యాయులు, యాజమాన్య కమిటీ సభ్యులు విద్యార్థులు తల్లిదండ్రులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి




**కల్లూరు మేజర్ న్యూస్ :** విద్యార్థులు మూఢనమ్మకాలను వీడి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని హెచ్ఎం శ్రీవాణి జన విజ్ఞాన వేదిక జిల్లా కన్వీనర్ వేణుగోపాల్ అన్నారు పులిచెర్ల మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కల్లూరు పులిచెర్ల మంగళంపేట ఎల్లంకి వారి పల్లి కావేటి గారి పల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు జన విజ్ఞాన వేదికఆధ్వర్యంలో చెకుముకి పరీక్షలు నిర్వహించారుచెకుముకి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలోజే వి వి సభ్యులు ఆషరా ఉపాధ్యాయులు రాజేంద్ర, రహమద్ బాషా ,గురవయ్య నవాబ్ భాషా, చంద్రబాబుఅబ్దుల్లా విద్యార్థులు పాల్గొన్నారు.

# జనహితమే లక్ష్యం.. జగనన్నకే సాధ్యం

### - జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పెనుమూరు, మేజర్ న్యూస్:**
రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం పెనుమూరు సచివాలయం ఆవరణలో ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి, సత్యవేడు నియోజకవర్గ పరిశీలకుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి దయసాగర్ రెడ్డి అధ్యక్షతన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నూక తోటి రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సచివాలయం ఆవరణలో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను భారీ ఎత్తున తన కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు పంచిపెట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి జనహితమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటున్న ఏకైక ఒక్క జగనన్నకే సాధ్యమన్నారు. అనంతరం దయాసాగర్ రెడ్డి మాట్లాడుతూ పెనుమూరు మండలంలో తాటి మాకులపల్లి పంచాయితీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలా ఉందని ఈ పంచాయతీ అభివృద్ధికి మహాసముద్ర కుటుంబం ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. అనంతరం సచివాలయం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేపట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమలత రెడ్డి గారు,సింగిల్ విండో చైర్మన్ గోవింద్ రెడ్డి



గారు, జడ్పిటిసి దొర స్వామి యాదవ్ గారు, వైస్ ఎంపీపీ లు కోదండన్, జ్యోతి, శివలింగం, బాలాజీ, ,ఎక్స్ ఆర్మీ గంధం ముని, దేవరాజు రెడ్డి ,దూది త్యాగ, రాజ ఇండ్లు గుణశేఖర్, తూపల్లి మోహన్ ,సురేష్ , అగ్రహారం నరసింహారెడ్డి, నక్క సుబ్రహ్మణ్యం రెడ్డి, చక్రవర్తి నాయుడు ,ఈశ్వర్ రెడ్డి, విశ్వనాథం, లక్ష్మీపతి ,సింగం సుధాకర్ రెడ్డి, రామమూర్తి మందడి, వెంకటస్వామి మందడి, భూపతి నాయుడు, కంబాల చేను వాసు, గురుమూర్తి , రెడ్డప్ప, వడ్డీపల్లి దొరై రాజ్, గొడుగుమాని పల్లి శ్రీనివాసులు రెడ్డి, ఎలుంగుండ్లపల్లి సుధాకర్ రెడ్డి, బొంతి వంక సుధాకర్ నాయుడు, కంబాల చెను మోహన్, సన్యాసిపల్లి రామకృష్ణా రెడ్డి, రామాపురం రాజారెడ్డి, అడివిపల్లి రాజారెడ్డి, బండ కింద పల్లి విజయ్ శేఖర్ రెడ్డి,మురాడ్ ఖాన్ , గొల్లపల్లి రామచంద్రయ్య యాదవ్, దీన యాదవ్, కల్వకుంట దొరస్వామి,పయని ,గజపతి రెడ్డి, ఏర్ర పండు, కలవకుంట అనిల్ కుమార్ రెడ్డి , ఎక్స్ ఆర్మీ మునికృష్ణారెడ్డి , సుధాకర్ రెడ్డి, పాలెం కొత్తూరు సుబ్రహ్మణ్యం రెడ్డి,దొండపాటి మునికృష్ణమనాయుడు, సామిరెడ్డిపల్లి మధు, సర్పంచులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని రొంపిచెర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం కేక్ కట్ చేసి, బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. అలాగే వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీం ఖాన్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా చేసుకొని ముందుకు సాగు తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీం ఖాన్, సర్పంచ్‌లు నాగిరెడ్డి, అన్సర్ బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు చెంచురెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, కోటా వెంకటరమణ, కరీముల్లా, యుగంధర్ రెడ్డి, ఖాదర్ బాషా, శ్రీనాథ నాయుడు, చిన్న నాగరాజ, లక్ష్మయ్య, సురేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ

**వి.కోట, మేజర్ న్యూస్:**



వి.కోట సి.యం.వై.యస్ జగన్ మోహన్ రెడ్డి 51వ జన్మదిన సందర్భంగా వి.కోట ప్రభుత్వ బిసి హాస్టల్ బాలికలకు150 మందికి పంపిణీ ప్రభుత్వ బాలురు హాస్టల్ నందు 170 సుమారుగా 370 మంది హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు ఆధ్వర్యంలో బిర్యాని ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధన ప్రతి విద్యార్థికి ప్రతి సంవత్సరం 15,000 అమ్మఒడి విద్యార్థులకు ట్యాబ్లు రుచికరమైన మెనూ ప్రకారం గోరుముద్ద కార్యక్రమం ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతూ ఉంది ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివి తల్లితండ్రులకు చదువుకున్న పాఠశాలకు ఆ ప్రాంతానికి మంచి పేరు తేవాలని అదేవిధంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. హాస్టల్ వార్డెన్లు చైర్మన్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తనయుడు నరేంద్ర, వైస్ సర్పంచ్ అక్మల్ భాష, కలీల్, దవనం భక్త, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

### విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్న విద్యాదాత జగనన్న



**పెనుమూరు, మేజర్ న్యూస్:**

విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్న విద్యాదాత సమసమాజ నిర్మాత మన ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి అన్నారు. గురువారం పెనుమూరు ఉన్నత పాఠశాల ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్న ట్యాబుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల బతుకులు మారాలంటే.. తలరాతలు మారాలి. తలరాతలు మారాలంటే.. చదువు అనే ఒకే ఒక్క ఆస్తి ద్వారానే మారుతుందన్నారు. సీఎం జగన్ తన పుట్టిన రోజున ఎంతో ఇష్టమైన చిన్నారుల భవిష్యత్తు కోసం చేస్తున్న మంచి కార్యక్రమంలో పలుపంచు కోవడం దేవుడు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి 2 భాస్కర్ నాయుడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర నాయుడు, వైస్ ఎంపీపీ కోదండన్, జ్యోతి ,సింగల్ విండో చైర్మన్ గోవిందా రెడ్డి, జెడ్పిటిసి దొరస్వామి యాదవ్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, గుణశేఖర్ భూపతి నాయుడు ,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**

సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమాభివృద్ధికి కృషి చేసిన దార్శినికుడని రాష్ట్ర వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాలు కృపా లక్ష్మి అన్నారు. కార్వేటి నగరం మండల కేంద్రంలో గాండ్ల మిట్టకూడలి వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరంఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ లతా బాలాజీ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి నాలుగున్నరేళ్లుగా పాలన సాగిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ఆయనకు అండగా ఉందామని పిలుపునిచ్చారు. సీఎం జగన్ జన్మదినోత్సవాన్ని నేడు తెలుగు ప్రజలు పండువగా జరుపుకుంటున్నారని తెలిపారు.జై జగనన్నా అంటూ నినాదాలతో హోరెత్తించారు. అన్నదాన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పలువరు ప్రజలు, మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని అభిమానాన్ని చాటుకున్నారు. 1000 పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ రాజు, సింగిల్ విండో అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, మాజీ జెడ్పిటిసి సభ్యులు దేవకి లోకనాథ్ రెడ్డి, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ సుమతి, ఎస్ఆర్ పురం మార్కెటింగ్ ఉపాధ్యక్షులు గోపి, ఎంపీటీసీలు ధన శేఖర్ యాదవ్, మురుగయ్య శ్రీనివాసులు, నందిని మండల కోఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి కృష్ణాపురం జలాశయం మాజీ అధ్యక్షులు చెందు రాజు, గోపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### పేదోడి సొంతింటి కల వైఎస్ జగన్ తోనే సాధ్యం

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:**



పేదోడి సొంతింటి కల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. గురువారం రొంపిచెర్ల మండలం, బొమ్మయ్య గారి పల్లి గ్రామపంచాయతీ జగనన్న లేఅవుట్ లో పి.అమీనాబీ నిర్మించిన జగనన్న పక్కా ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదోడి సొంతింటి కల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వం పేదలకు నిర్మిస్తున్న జగనన్న ఇళ్ల నిర్మాణాలపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోపణలు చేయడం తగదన్నారు. 5 సంవత్సరాలు చంద్రబాబు ఎన్ని ఇళ్లు నిర్మించాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీం ఖాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు కోటా వెంకటరమణ, ఖాదర్ బాషా, కరీముల్లా, చిన్న నాగరాజ, లక్ష్మయ్య, సైఫుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా
# సిఎం జన్మదిన వేడుకలు



**పలమనేరు, మేజర్‌న్యూస్:**

పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఎమ్మెల్యే ఎన్.వెంకటేగౌడ ఆధ్వర్యంలో అభిమానులు మరియు నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాలకు నాంది పలికితే, నేడు తండ్రికి తగ్గ




తనయుడిగా జగనన్న రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మీ అందరి చల్లని ఆశీస్సులు దీవెనలు మన ప్రియతమ ముఖ్యమంత్రి జగనన్న మీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ఎల్లవేళలా సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని నియోజకవర్గంలోని వివిధ దేవాలయాల్లో పూజా కార్యక్రమాలను చేపట్టారు.అనంతరం పలమనేరు పట్టణంలో రూరల్ కింగ్ డమ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో మహిళలకి వారి ఆర్థిక స్వావలంబన కొరకు 300 మందికి కుట్టు మిషన్లను పంపిణీ చేయడం జరిగింది అలాగే పలమనేరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్తలకి ఐడీ కార్డులను అందజేశారు.ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ చాముండేశ్వరి సుధాకర్, వైసిపీ రాష్ట్ర కార్యదర్శి మొగశాల కృష్ణమూర్తి, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, వై సిపీ పట్టణ కన్వీనర్ ఎస్ కె ఎస్ జాఫర్, రూరల్ మండలం కన్వీనర్ బాలాజీ నాయుడు,గంగవరం మండల కన్వీనర్ మోహన్ రెడ్డి,జడ్పీటిసి మల్లికా రంగనాథ్, మురళీకృష్ణ,ప్రహ్లాద, రమేష్ రెడ్డితో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు,పంచాయతీ సర్పంచులు,ఎంపిటిసి లు,సింగిల్ విండో చైర్మన్ లు,వైసీపీ కార్యకర్తలు,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి

**- ఏపీఎస్ ఆర్టిసి వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**







రాష్ట్ర ముఖ్యమంత్రి, జన నేత జగన్ మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని ఏపీ ఎస్ ఆర్ టి సి వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం నగర సమీపం లోని ఒకటవ వార్డు చెందిన స్థానిక మురకంబట్టు సమీపం లో గల అయ్యప్ప గార్డెన్స్ నందు ఏపీ ఎస్ ఆర్ టి సి వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి అధ్వర్యంలో నియోజకవర్గం లోని యాభై నాలుగు వేల మంది డ్వాక్రా మహిళలకు వారి భర్తలకు బట్టలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు ఎంపీ రెడ్డప్ప విచ్చేశారు. తొలుత ముఖ్య మంత్రి జన్మదినం లో భాగంగా కేక్ కట్ చేసి వైసిపి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం నియోజకవర్గం లోని డ్వాక్రా మహిళలకు క్రిస్మస్, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలు, మహిళా పక్షపాతి అని ప్రభుత్వం నుంచి కుటుంబానికి అందే సంక్షేమ పథకాలన్నీ మహిళలకు చేరాలని అమ్మ ఒడి, విద్యా దీవెన, తదితర పథకాలకు సంబంధించి నగదు జన్మ మహిళల ఖాతాలలో జమ చేయడం జరుగుతోందని తెలిపారు. ప్రజా సంక్షేమం లక్ష్యంగా పరిపాలన కొనసాగించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ రెడ్డి, వివిధ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, వైసిపి కార్యకర్తలు, అనుచరులు అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సాంకేతికతను పెంచేందుకు

## విద్యార్థులకు ప్రభుత్వం ట్యాబ్‌లు పంపిణీ

- తొట్టంబేడు పంచాయతీ సర్పంచ్ సుబ్బయ్య



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:**

సాంకేతికతను పెంచేందుకు విద్యార్థులకు ప్రభుత్వం ట్యాబ్‌లు పంపిణీ చేస్తోందని తొట్టంబేడు పంచాయతీ సర్పంచ్ సుబ్బయ్య అన్నారు. తొట్టంబేడు పంచాయతీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే 8వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, తొట్టంబేడు మండల ఇన్చార్జి తొట్టంబేడు పవిత్ర రెడ్డి సూచనలు మేరకు గురువారం ప్రారంభించారు. తొట్టంబేడు మండలం ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ , మండల వైసీపీ సీనియర్ నాయకులు ఉన్నం వాసుదేవ నాయుడు, వైస్ ఎంపీపీ కన్నలి మల్లికమ్మల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సర్పంచ్ సుబ్బయ్య మాట్లాడుతూ సర్కారు బడుల్లో విద్యను సాంకేతికీకరణ బాట పట్టించడానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతిస్తోందన్నారు. సర్కారు పాఠశాలల్లో విద్యార్థులు కిందిస్థాయి నుంచే సాంకేతికతపై పట్టు సాధించేలా ముందు చూపుతో ట్యాబ్‌లు అందిస్తూ విద్యార్థుల దీర్ఘకాలిక ప్రయోజనాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. మొత్తం 12 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చిన్న చదువుల నుండి పెద్ద చదువులు వరకూ ప్రభుత్వమే అన్నీ భరిస్తోందన్నారు. సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంబంధం శెట్టి మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. విద్యార్థులు ప్రభుత్వం ఇచ్చే ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ మల్లారపు వీరాస్వామి, పాఠశాల ఉపాధ్యా యులు రమణయ్య ,సుగుణమ్మ , శ్రీధర్, పద్మనాభం, సిద్దయ్య, వేణుగోపాల్, ఆశాలత,వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫుడ్ ఫెస్టివల్ మరియు మాక్ పార్లమెంట్ నిర్వహణ




**శాంతిపురం, మేజర్‌న్యూస్:**

స్థానిక మండల పరిధిలోని పరమహంస యోగానంద విద్యాలయంలో గురువారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు అనంతరం విద్యార్థులచే మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహింపచేశారు. ఫుడ్ ఫెస్టివల్ లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో వివిధ రకాల రాష్ట్రాలకు సంబంధించిన ఆహార పదార్థాలను తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించి అందరికీ పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల ఆహార పదార్థాలను రుచి చూసి వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. మాక్ పార్లమెంట్‌లో వివిధ రాష్ట్రాల రాజకీయ నాయకుల వేషధారణతో విద్యార్థిని, విద్యార్థులు విచ్చేసి వారి వారి ప్రతిభాపాటవాలతో దేశ పరిపాలన మరియు చట్టాలు చేయడంలో పార్లమెంటు స్థానం ఏమిటో, అందులోని సభ్యులు ఎలా మసులుకోవాలో విద్యార్థులు అందరికీ అర్థమయ్యేలా మాక్ పార్లమెంట్‌లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని సోషల్ డిపార్ట్మెంట్ సంబంధించిన ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు షమీం, మురుగన్, మరియు ప్రసన్న విద్యాలయల సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ సారథి.. జననేత జగన్ అన్న..

- రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కత్తూరు కృపా లక్ష్మి





**పెనుమూరు, మేజర్ న్యూస్:**

దేశానికి మార్గదర్శకమవుతూ.. పరిపాలన దక్షుడుగా ప్రజల నీరాంజనాలు అందుకుంటున్న, సంక్షేమ సారధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కత్తూరు కృపా లక్ష్మి అన్నారు. గురువారం మండల కేంద్రమైన పెనుమూరులోని బస్టాండ్ కాంప్లెక్స్ వద్ద జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కామసాని విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కత్తూరు కృపా లక్ష్మిచే జగనన్న జన్మదిన వేడుకలలో భాగంగా పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన సారధిగా పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాబోవు ఎన్నికల్లో కూడా మన జగనన్న ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. పార్టీ ప్రతిష్ట కోసం తన కుటుంబం ఎల్లవేళలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి రుణపడి ఉంటామన్నారు. అనంతరం వేడుకల్లో భాగంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్ రెడ్డి,నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్ , మైనార్టీ జెడ్పి కోఆప్షన్ నెంబర్ ఆమీన్ భాయ్ ,మండల సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, మండల యువత అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, పెనుమూరు మైనారిటీ నాయకుడు సల్మాన్ ఖాన్ వైకాపా సీనియర్ నాయకుడు యతీశ్వర్ నాయుడు,వడ్డెర కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మనోహర్,మండలరైతుకమిటీఅద్యక్షుడు లక్ష్మీపతి,బీసీసెల్ అద్యక్షుడునీలాపండరినాద్,ఎస్సీసెల్అద్యక్షుడుదాము,,మునిరాజా,కోటకొండ హరి,మల్లయ్య,శ్రీహరి,డి ఎస్ఆర్బ్రిక్స్రాజారెడ్డి,నరసింహరెడ్డి, రామకృష్ణారెడ్డి, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కడియాల మహేష్, కారకంపల్లి దాము, అనిల్ కుమార్, కార్యకర్తలు అభిమానులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం చేసిన రామ్ సునీల్ రెడ్డి



**తిరుపతి, మేజర్‌న్యూస్ :**

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని గురువారం తిరుపతిలోని రుయా ఆసుపత్రి, అలిపిరి బస్టాండ్ ప్రాంతాల లోని యాచకులకు, భక్తులు 300 మందికి వైయస్సార్సీపీ రాష్ట్ర నాయకులు, ఎస్ డి హెచ్ ఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ డి రామ్ సునీల్ రెడ్డి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రామ సునీల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యాన్ని కలిగించాలని వెంకటేశ్వర స్వామికి మొక్కులు చెల్లించి 101 టెంకాయలు కొట్టినట్టు చెప్పారు. ప్రతి ఏటా సీఎం పుట్టినరోజును పురస్కరించుకొని కడప, రాయచోటి అన్నమయ్య జిల్లాతో పాటు తిరుపతి జిల్లాలలో సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతోందని చెప్పారు. జగన్ రెడ్డి ఇచ్చిన హామీల మేరకు 100% నవరత్నాలను హామీల చేసిన ముఖ్యమంత్రిగా చరిత్ర పుటల్లోకి ఎక్కారని గుర్తు చేశారు. 2024 తిరిగి వైఎస్ఆర్సిపి అధికారంలోకి రావడం ఖాయమని, జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర అభివృద్ధిలో మరింత ముందుకు వెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పేద ప్రజల అభివృద్ధి

# జగనన్నతోనే సాధ్యం

డిప్యూటీ సీఎం కుమార్తె కృపా లక్ష్మి



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:**

పేద ప్రజల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తె వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు కృపా లక్ష్మి అన్నారు గురువారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 51 వ జన్మదినం సందర్భంగా ఎస్ఆర్ పురం కార్వేటినగరం వెదురుకుప్పం పెనుమూరు పాలసముద్రం మండలాల్లో అంగరంగ వైభవంగా జగనన్న జన్మదిన వేడుకలు నిర్వహించారు ఎస్ఆర్ పురం మండలంలో ఎస్ఆర్ పురం మండల కార్యాలయం నుంచి పుల్లూరు క్రాస్ రోడ్డు వరకు ర్యాలీగా వెళ్లి పుల్లూరు క్రాస్ రోడ్ లో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అలాగే పాలసముద్రం మండలంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తె కృపా లక్ష్మి బలిజ కండిగ నుంచి పాలసముద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు ప్రతి గ్రామంలో జగనన్న జన్మదిన వేడుకలు నిర్వహించారు అలాగే కృపా లక్ష్మి కి ప్రతి గ్రామంలో మంగళహారతులతో స్వాగతం పలికారు గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో 6 మండలాల్లో జగనన్న జన్మదిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి వైసిపి నాయకులు మధ్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గురువారెడ్డి జడ్పిటిసి ప్రసాద్ రెడ్డి మండల కన్వీనర్ మణి పాలసముద్రం మండల కన్వీనర్ తులసి యాదవ్, పెనుమూరు మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి పెనుమూరు మండల యూత్ అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ యశోద రెడ్డి,జనార్ధన్ కుప్పయ్య నాగరాజ్ శెట్టి ఎన్నారై భాస్కర్ రెడ్డి ఆనంద్ బాబు మాధవయ్య పెనుమూరు మండల ఎతేశ్వర్ నాయుడు మునీంద్ర, సర్పంచి చిట్టి మహేష్ అమృత్ రాజ్ టైలర్ ప్రభాకర్, జయ చిన్న దొరై, మాజీ సర్పంచ్ ముత్తు అనంతరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్షకు మద్దతుగా జనసేన టిడిపి నాయకులు



**పుంగనూరు, మేజర్ న్యూస్ :** పుంగనూరులో గురువారం వరుసగా మూడవ రోజు న్యాయవాదులు చేపట్టిన ఏపీ టైటిల్ యాక్ట్ ను రద్దు చేయాలని న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష కు మద్దతుగా జనసేన – టీడీపి నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి పగడాల రమణ,టిడిపి జనసేన పుంగనూరు మండల అధ్యక్షులు మాధవరెడ్డి, విరుపాక్షి , టౌన్ ప్రసిడెంట్ గాజుల నరేష్, టీడీపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు అసురి బాలాజీ ,జిల్లా పోగ్రామ్స్ చైతన్య రాయల్, ప్రధాన కార్యదర్శి కుమార్, సివి రెడ్డి, పోలీస్ గిరి ,సద్దాం,హరీ నాయక్, బాలాజీ నాయక్,కలేసా, చౌడప్ప, శీన, సుధ అనెస్ లు పాల్గొన్నారు.

## కే.ఆర్ బలిజ గ్రూప్ చేయూత



**పుంగనూరు, మేజర్ న్యూస్:** అనారోగ్యం తో బాధపడుతున్న బలిజ కేఆర్ గ్రూప్ సభ్యుడు సవరం పవన్ తండ్రి గోవింద్ కు పుంగనూరు బలిజ యువత గురువారం చేయూతని అందించారు. ఆపదలో ఉన్న తోటి బలిజ కులస్తుడు పవన్ కు కె.ఆర్ బలిజ గ్రూప్ సభ్యులు అండగా ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చి రూ.32 వేలు ఆర్థిక సహాయం అందించారు. కె.ఆర్ బలిజ గ్రూప్ అడ్మిన్స్ పసుపులేటి విజయ్ ప్రకాష్, ఆవుల చైతన్య రాయల్, గాజుల నరేష్ రాయల్, అసూరి బాలాజి రాయల్ ,శ్రావణ్ రాయల్, రాయల్ కుమార్, మోహన్ రాయల్ ,సురేష్ రాయల్‌లు పాల్గొన్నారు.

## తిరుపతిలో న్యాయవాదుల భారీ బైక్ ర్యాలీ

**తిరుపతి లీగల్, మేజర్ న్యూస్:** ఏపీ భూహక్కు చట్టాన్ని వ్యతిరేకిస్తూ గురువారం తిరుపతి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏపీ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టంగా న్యాయవాదులు అభివర్ణించారు. తిరుపతి కోర్టు ప్రాంగణం నుంచి సుమారు 300 మంది న్యాయవాదులు బైక్ ర్యాలీని తిరుపతి పురవీధుల మీదుగా చేపట్టారు.ఆర్టీసీ బస్టాండ్ ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందించారు. అంతకు ముందు నాలుగు కాళ్ళ మండపం, అంబేద్కర్ విగ్రహం,పాత మునిసిపల్ ఆఫీస్,భవానీ నగర్,స్విమ్స్ కూడలి, ఎన్టీఆర్ సర్కిల్ ముందు నిరసనలతో హోరెత్తించారు. డిసెంబర్ 2 నుంచి తిరుపతి బార్ అసోసియేషన్ ఆధ్వర్వంలో ఉద్యమం తీవ్రతరం చేయనున్నారు.దశలవారీగా వివిధ రూపాలలో నిరసనలు చేపట్టేందుకు బార్ అసోసియేషన్ ప్రతినిధులు కార్యాచరణ రూపొందించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వెంకట కుమార్ ఉపాధ్యక్షుడు టి. గోపిచంద్,ప్రధాన కార్యదర్శి,ఎం.మురళి,మాజీ అధ్యక్షుడు దినకర్, షణ్ముగం యాదవ్,రవితేజ మహిళా ప్రతినిధి వై.కె.మల్లీశ్వరిదేవి, సహాయ కార్యదర్శి గాలి మధు, సీనియర్ న్యాయవాదులు ఎం.ఎస్.మణి, చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు యోగానంద్, బి.ఉషాకిరణ్, మావిళ్ల హరీష్, ఆనంద్, గిరి,మునెయ్య, కృష్ణయ్య, రమేష్, చంద్రయ్య, నరసింహ తదితర పాల్గొన్నారు.





- వైకుంఠ ద్వారంతో సిద్ధమైన ప్రత్యేక ఏర్పాట్లు
- ఆలయం వద్ద పోలీసులచే పటిష్ట భద్రత
- భక్తులను ఆకర్షిస్తున్న పుష్పాలంకరణ
- కనువిందు చేస్తున్న స్వాగతం తోరణాలు
- నిరంతరం పర్యవేక్షణలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి



### తుమ్మలగుంట శ్రీ కల్యాణ వెంకన్న ఆలయంలో

# వైకుంఠ ఏకాదశికి సర్వం సిద్ధం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. తిరుపతి పరిసర ప్రాంతాల నుంచి ఆలయానికి భక్తులు భారీగా చేరుకునే అవకాశం ఉన్నందున ఆలయంలో విశేష పుష్పాలంకరణ, పచ్చని తోరణాలతో సరి కొత్త శోభను సంతరించారు ఆలయ పరిసరాలతో పాటు గ్రామ శివార్ల నుంచి రంగుల విద్యుత్ దీపాలు, రక రకాల పుష్పాల అలంకరణతో అందంగా ముస్తాబైంది. భక్తుల రద్దీకి తగినట్లు ఆలయం వద్ద పటిష్ట క్యూలైన్లు ఏర్పాటు చేశారు. భక్తుల మధ్యన తోపులాట, తొక్కిసలాట లేకుండా పటిష్ట క్యూలైన్లు ఏర్పాటు చేశారు. తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనానికి వెళ్ళలేని భక్తులు అందరూ తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామిని దర్శించేందుకు వచ్చారు. ఆలయం వద్దకు భారీగా చేరుకునే సాదరణ భక్తులకు, ప్రముఖులకు క్రమ పద్ధతిలో దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

**శనివారం ఉదయం 4 గంటలకు వైకుంఠ ద్వారం ప్రారంభం :** ఈనెల 23వ తేదీన వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శనివారం తెల్లవారు జామున 4 గంటల నుంచి వైకుంఠ ద్వారం ప్రారంభిస్తారు. వైకుంఠ ద్వార దర్శనంకై ఆలయం వద్దకు తరలివచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు పటిష్ట ప్రణాళికతో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్ ఆధ్వర్యంలో ఎంఆర్ పల్లి పోలీసులు ఇప్పటికే పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

**ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలు :** తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు తెలుగు తల్లి విగ్రహం నుంచే వాహనాలకు అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నారు. టీటీడీ డెయిరీ ఫాం ఆవరణలో వాహనాలు పార్క్ చేసేందుకు స్థలాన్ని ఏర్పాటు చేశారు. అలాగే జాతీయ రహదారిపై నుంచి తుమ్మలగుంట ఆలయంకు వచ్చే వాహనాలను తుమ్మల గుంట వైఎస్ఆర్ క్రీడా ప్రాంగణం వద్ద నిలిపేందుకు వీలుగా పోలీసులు పార్కింగ్ స్థలాలను సిద్ధం చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా గ్రామస్తులు, శ్రీవారి భక్తులు పార్కింగ్ స్థలాల్లో మాత్రమే తమ వాహనాలను పార్క్ చేసి సహకరించాలని పోలీసు ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కోణంగపల్లిలో డ్రైనేజీ పనులు ప్రారంభం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని కోణంగపల్లిలో డ్రైనేజీ పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామానికి డ్రైనేజ్ సమస్య ఉందని గ్రామస్తులు డిప్యూటీ సీఎం నారాయణస్వామి దృష్టికి తీసుకొచ్చారు. సమస్యను గుర్తించిన డిప్యూటీ సీఎం ఆ గ్రామానికి డ్రైనేజ్ పనుల నిమిత్తం 3. 70 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేయడంతో పనులు ప్రారంభమైనట్లు గ్రామస్తులు తెలిపారు. డ్రైనేజ్ పనులు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు డిప్యూటీ సీఎంకు అభినందనలు తెలిపారు.

### గంగినేని చెరువు కట్టపై

## సరి కొత్త లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు

**- కమిషనర్ డా. జె అరుణ**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ప్రజలు, వాకర్స్ సౌకర్యార్థం గంగినేని చెరువు కట్టపై మెరుగైన కొత్త లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు నగర కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. గురువారం కమిషనర్ చెరువు కట్టపై లైటింగ్ సామర్థ్యం పెంచే పనులను తనిఖీ చేశారు. చెరువు కట్టపై వాకింగ్ చేసే వారికి, మహిళలకు మరింత సౌకర్యవంతంగా ఉండడం కోసం లైటింగ్ సామర్థ్యాన్ని పెంచడానికి వీలుగా 70 వాట్స్ బల్బుల స్థానంలో 150 వాట్స్ కొత్త బల్బులను ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులను కమిషనర్ తనిఖీ చేశారు. బల్బుల నాణ్యతను పరిశీలించారు. చెరువు కట్టపై పరిశుభ్రత పనులు మరింత మెరుగుపరచాలని, కట్ట అంచుల్లో ఉన్న ముళ్ళకంపలను తొలగించాలని ఆదేశించారు. కట్టను మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని, పుట్టినరోజు వేడుకలు, ఇతరత్రా చిన్నపాటి సెలబ్రేషన్స్ చేసుకునేలా చెరువు కట్టను తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఇదే సమయంలో చెరువు కట్టపై వ్యర్థాలను ఇష్టారాజ్యంగా పడేయకుండా ప్రజలు సహకరించాలన్నారు. ప్రధానంగా యువత చెరువు కట్టపై పారిశుద్ధ్య పనులకు తమ వంతు సహకారాన్ని అందించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్, ఎంఈ గోమతి, డీఈ వెంకట ప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, ఏఈ రవీంద్ర లోకేష్, లైటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



గంగినేని చెరువు కట్టపై కొత్త లైటింగ్ వ్యవస్థను పరిశీలిస్తున్న నగర కమిషనర్ అరుణ

## అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం 26000 ఇవ్వాలి

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** అంగన్వాడి కార్యకర్తలుగా పనిచేస్తున్న సిబ్బందికి కనీస వేతన 26 వేల రూపాయలు ఇవ్వాలని అంగన్వాడీ కార్యకర్తల కార్యదర్శి మమతా అన్నారు. కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిరవధిక సమ్మెలో భాగంగా 10వ రోజు భాగంగా పది ఆకారంలోమానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర నిర్వహించే సమయంలో చెప్పిన మాట నెరవేర్చాలన్నారు.కార్వేటినగరం, వెదురుకుప్పం, ఎస్ఆర్ పురం, మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు, సిఐటియు, ఏఐటీయూసీ పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు, నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, కెవిబి పురం

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:**

ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ చేసినట్లు డీవైఈవో ఆనంద రెడ్డి తెలిపారు. మండలంలోని 301 మంది విద్యార్థులకు ట్యాబ్ లు మంజూరయ్యాయన్నారు. ఒక ట్యాబ్ విలువ రూ.32 వేలు చేస్తుందని అన్నారు. డిజిటల్ విద్య పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. నాడు- నేడు పథకం ద్వారా ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తయారు చేయడం జరిగిందన్నారు. అలాగే ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కార్పోరేట్ పాఠశాలలకు బానిసైన మాజీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పాఠశాలను శిధిలావస్థలో ఉంచారని అన్నారు. అయితే ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలను నూతన సదుపాయాలతో నాడు - నేడు పథకం ద్వారా రూపు రేఖలు మార్చేశారని అన్నారు. విద్యార్థులు దీనిని దృష్టిలో వుంచుకొని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, తహసీల్దార్ అమరనాథ్, ఎంపీడీఓ రాజేంద్ర, మండల వైఎస్ ఆర్సీపీ కన్వీనర్ ఇబ్రహీం ఖాన్, ఎంఈఓ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు లోకనాథ రెడ్డి, హైమావతి, ప్రకాష్, ఆదర్శ పాఠశాల ప్రిన్స్ పాల్ సరళ, వైఎస్సార్సీపీ నాయకులు యుగంధర్ రెడ్డి, కరీముల్లా, ఖాదర్ బాషా, సురేంద్ర నాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల శెట్టేపల్లిలో ట్యాబుల పంపిణీ




**శాంతిపురం, మేజర్‌న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలో 8 వతరగతి చదువుచున్న విద్యార్థినీ విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం చేపటట్టరు. అందులో బాగంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, శెట్టేపల్లిలో ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య అధ్యక్షతన 8 వతరగతి విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో ట్యాబ్‌ల పంపిణీ చేయడము జరిగినది. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ దాదాపుగా రు. 35000/- విలువచేశే ట్యాబులలో ఎంతో విలువైన సమాచారము నిక్షిప్తం చేశారని వాటిని విద్యార్థులు దుర్వినియోగం కాకుండా చూడవలసిన భాధ్యత తల్లిదండ్రులకు ఉన్నదని తెలియజేసినారు. ఈ కార్యక్రమమునకు పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఎన్. మంజుల,మరియు కమిటీ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు పి.భార్గవి, ఎమ్.కుసుమకుమారి, జి. నరిసింహులు, కె.వి.ఎస్ పద్మావతి బి. నాగభూషణం మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:**



మండలం అంతటా ఘనంగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసీపీ నేతలు నిర్వహించారు. మండల కేంద్రంలో వైయస్సార్ విగ్రహం ముందు భారీ కేక్ కట్ చేసి బాణాసంచా కాలుస్తూ జన్మదిన వేడుకలను సంబరంలా నిర్వహించారు. శాంతిపురంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేశారు ఎమ్మెల్సీ భరత్ పలువురు మండల్ నాయకులు. రాళ్ళబూదుగూరు లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ ను కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి నేతలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత సంక్షేమ సారథి మన ప్రియతమ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాసులు ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి వైస్ ఎంపీపీ పట్టాభి మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి రెస్కో మాజీ చైర్మన్ చక్రపాణి రెడ్డి స్టేట్ డైరెక్టర్లు చంగప్ప సుకుమార్ సింగల్ విండో చైర్మన్ మునిరత్నం గౌడు పలువురు సర్పంచులు ఏ విజయం భాస్కర్ ఎంపీటీసీలు రవికుమార్ చలం వైయస్సార్ మహిళలు చేతుల మీదుగా కేక్ కట్ చేపించి అందరికీ పంచిపెట్టారు

# జీసస్ క్రీస్తు జీవితం ఆదర్శనీయం

### కలెక్టరేట్‌లో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు:

## ఇంచార్జ్ జెసి పెంచల కిషోర్



**తిరుపతి, మేజర్ న్యూస్ :**

జీసస్ క్రీస్తు కరుణామయుడు, వారి జీవితం ఆదర్శనీయం అని, జిల్లా కలెక్టరేట్ నందు ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తిరుపతి జిల్లా ఇంఛార్జి జెసి పెంచల కిషోర్ అన్నారు.గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందస్తు క్రిస్మస్ వేడుకలు హై టీ కార్యక్రమం ఆం.ప్ర రాష్ట్ర క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఇందులో పలువురు క్రిస్టియన్ పాస్టర్లు, క్రిస్టియన్ లు హాజరవగా జిల్లా ఇంఛార్జి జెసి పెంచల కిషోర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పలువురు ఏసుక్రీస్తు గారి స్తుతి గేయాలు ఆలపించారు.ఈ సందర్భంగా ఇంఛార్జి జెసి మాట్లాడుతూ ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ డిసెంబర్ నెల 25 తేదీన యేసు క్రీస్తు జన్మదినాన్ని ప్రపంచవ్యాప్తంగా అత్యంత భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున తిరుపతి జిల్లాలో ముందస్తు క్రిస్మస్ హై టీ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఏసుక్రీస్తు శాంతి కాముకులని వారి జననమే ప్రపంచానికి ఒక గొప్ప సందేశమని, వారు ఒక దేవదూత అని, గొర్రెల కాపరి కుటుంబంలో పుట్టిన ఏసుప్రభువు వారి జీవనశైలి ప్రపంచానికే దిక్సూచి అయిందని, ప్రజల పాపాలను హరించి వారిని పరిశుద్ధాత్ములుగా చేయుటలో వారి పాపాలను శిలువగా మోసిన కరుణామయుడని, వారి జీవితం ఆదర్శనీయం, అనుసరణీయం, చిరస్మరణీయమని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము క్రిస్టియన్ మైనారిటీల కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని అందులో భాగంగా చర్చి పాస్టర్లకు జిల్లాలో 241 మందికి నెలకు ఐదువేల రూపాయల వంతున గౌరవ వేతనం అందించడం జరుగుతుందని, పవిత్ర జెరూసలేం యాత్ర పథకం ద్వారా అర్హులైన క్రైస్తవ యాత్రకు సబ్సిడీ కింద మూడు లక్షల పైన ఆదాయం కలిగిన వారికి 40000 నుండి 60 వేల వరకు, మూడు లక్షల కన్నా ఎక్కువ ఆదాయం ఉన్నవారికి 20వేల నుండి 30 వేల వరకు సబ్సిడీ అందిస్తూ క్రైస్తవుల పవిత్ర స్థలమైన జేరుసలెం మరియు ఇతర పవిత్ర ప్రదేశాలను సందర్శించుటకు సహకారం అందిస్తోందని తెలిపారు. క్రైస్తవ స్మశాన వాటికలకు ఆర్థిక సహాయం చర్చిల నిర్మాణము మరియు మరమ్మత్తులకు ఆర్థిక సహాయం, పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్, మెరిట్ కమ్ మీన్స్, వైయస్సార్ చేయూత తదితర సంక్షేమ పథకాలను క్రైస్తవ మైనారిటీల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.అనంతరం క్రిస్మస్ వేడుకల కేక్ ను ఇంచార్జ్ జేసి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి క్రిస్టియన్ పాస్టర్లు తదితరులతో కలిసి కట్ చేశారు. క్యాండిల్ లైట్ వెలిగించి తమ అనుభూతిని పంచుకున్నారు.దీనికి ముందు పలువురు వక్తలు క్రిస్మస్ వేడుకల ప్రాసస్త్యంపై ప్రసంగించారు. జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి చిన్నా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ముందస్తు క్రిస్మస్ వేడుకలు తిరుపతి జిల్లాలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపి, క్రిస్టియ న్ మైనారిటీలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో అరుల్ అరసు, రాజేంద్ర, డి.వి పాల్ రాజు జిల్లా క్రిస్టియన్ సెల్ ప్రెసిడెంట్, దేవదానం, జయపాల్, భీమ్ రెడ్డి, చంద్రన్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య తోటే ఉన్నత లక్ష్యాలు సాధ్యం

### స్థానిక ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:**

విద్యార్థులు తమ లక్ష్యాలు సాధించాలంటే ఉన్నత చదువులు అవసరమని స్థానిక ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు పేర్కొన్నారు.గురువారం చిత్తూరు పట్టణం గిరింపేట నందు ఉన్న మున్సిపల్ హై స్కూల్ నందు జిల్లా విద్య శాఖ అధికారి విజేయేంద్ర రావ్ తో కలసి బైజుస్ టాబ్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలు 8వ తరగతి నుండి ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు డాక్టర్లు, శాస్త్రవేత్తలు అవ్వాలన్న గోల్స్ పెట్టుకొని చదువు కోవాలని బాల బాలికలకు సూచించారు.పిల్లల భవిష్యత్ లో మహోన్నతమైన మార్పులు తీసుకురావాలన్నదే ముఖ్యమంత్రి యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. మన పిల్లలు కూడా అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలన్న ఉద్దేశంతో దేశం లో ఏ రాష్ట్రం లేని విదంగా మన రాష్ట్రంలో విద్య కు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కిట్టుతో బుక్స్, యూనిఫారం, షూస్, సాక్సలు, బ్యాగు, 8 వతరగతి చదివే పిల్లలకు బైజుస్ టాబ్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. మనబడి నాడు నేడు ద్వారా ప్రైవేట్ పాఠశాలల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. విద్య వైద్యం తో పాటుగా అనేక సంక్షేమ కార్యక్రమాలు పారదర్శకంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా 8 వ తరగతి చదివే 18, 130 మంది పిల్లలకు మరియు 3357 మంది ఉపాధ్యాయులకు కలిపి మొత్తం 21,487 ట్యాబ్స్ పంపిణీ చేయడం జరిగిందని, 2023 - 24 విద్యా సంవత్సరంలో చిత్తూరు జిల్లాలో 448 పాఠశాలల్లో చదువుతున్న 17,355 మంది పిల్లలకు రూ.57,27,15000 - విలువ గల ట్యాబ్స్ అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ట్యాబ్ లోను ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథ్ సబ్జెక్టు లతోపాటుగా సందేహాలను నివృత్తి కోసము ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇన్స్టాల్ చేయబడింది అన్నారు. విద్యార్థులు సులభంగా విదేశీ భాష నేర్చుకునే విధంగా డ్యాలింగో యాప్ కూడా ఇన్స్టాల్ చేయబడిందని, అవాంఛనీయ సైట్లు నిరోధించే లక్ష్యంతో ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా దీన్ని రూపొందించడం జరిగింది అన్నారు.అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థుల కు ట్యాబ్స్ పంపనిచేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ చంద్రశేఖర్, యం ఈ ఓ.సెల్వరాజ్,పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం లో ఘనంగా

# రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**వరసిద్ధినికి వై ఎస్ జగన్ మో హన్ రెడ్డి**

**పేరుతో ప్రత్యేక పూజలు**

**500 మందికి అన్నదానం**



**ఐరాల,(మేజర్ న్యూస్)**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ను గురువారం ఉదయం కాణిపాకం లో పూతలపట్టు ఎమ్మెల్యే ఎం ఎస్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి పేరుతోప్రత్యేక అభిషేకం,పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే ఎం ఎస్ బాబు చేతులు మీదుగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. తరువాత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈలాంటి పుట్టిన రోజు వేడుకలు జరుపుకొని ఆర్య ఆరోగ్యాలతో వందేళ్లు జీవిస్తూ 2024 మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని వరసిద్ధి వినాయక సామి అనుగ్రహం ఈల్లవేళల ఉండా లని కాణిపాకం వినాయక స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే ఐరాల మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలు కు అందజేసిన సంక్షేమ పథకాలు ,అభివృద్ధి చూసే ప్రజలు రెండో విడత ముఖ్య మంత్రి గా జగన్ మోహన్ రెడ్డిని అశ్వర దిస్తారని అన్నారు. కాణిపా కం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలు హృదయాలలోస్థిరంగా నిలిసి పోయారని తద్వారా ప్రజలు రానున్న ఎన్నికలలో ఎలాంటి మార్పుకోరుకొనే ఆలో చనలు లేవన్నా రు.ఈకార్యక్రమంలో ముదిగోళం, సురేంద్ర రెడ్డి, రవిప్రసాద్,కాణిపాకం సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి,చిన్నారెడ్డి, సుధీర్, రవిచంద్రా రెడ్డి,చంద్రా రెడ్డి,భాస్కరయ్య,లతో పాటు పలువురు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీనాయకులు,అభిమానులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల అభివృద్ధి వైసిపి పార్టీ తోనే సాధ్యం

## వైసిపి నాయకులు భుపేష్ గోపీనాథ్

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్**

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి వైసిపి పార్టీ తోనే సాధ్యం అని వైసిపి నాయకులు భుపేష్ గోపీనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం నగరం లోని స్థానిక సంతపేట నందు గల రాగి మాను సర్కుల్ నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్టింగ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజక వర్గం ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు విచ్చేశారు. ప్రధమంగా కేక్ కట్ చేసి పేదలకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు పథకాలను ఖాతాలలో నేరుగా జమ చేసే తిని ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నని రాష్ట్రం అభివృధి చెందాలంటే మరో మారు జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అనంతరం వైసిపి నాయకులు భుపేష్ మాట్లాడుతూ ప్రతి బలహీన సామాజిక వర్గానికి సముచిత స్థానం న్యాయం జరగాలంటే ప్రత్యేక కార్పొరేషన్లు అవసరమని వాటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్, కార్పొరేటర్ జ్ఞాన జగదీష్, ఇతర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# జగనన్నే ఎందుకు కావాలి?

**చౌడేపల్లి(మేజర్ న్యూస్)**



చౌడేపల్లి మండలం,పుదిపట్ల గ్రామంలో జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాయకులు, జడ్పిటిసి సభ్యులు ఎన్ దామోదర్ రాజు ఎంపీపీ గాజులు రామ్మూర్తి , వైయస్సార్సీపి పార్టీ మండల అధ్యక్షులు, అంజి బాబు ,వైస్ ఎంపీపీ నరసింహ యాదవ్ , సచివాలయాల మండల కన్వీనర్ రుక్మిన మ్మ, ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్ , సర్పంచుల సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి , సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, రెడ్డప్ప , కోటేశ్వరరావు , మోహన్ రెడ్డి, వంశీ , శ్రీపతి , సచివాల సిబ్బంది, సెక్రటరీ లు, వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

## జాగ్రత్తగా ప్రత్యేక ఓటరు జాబితాను రూపొందించాలి

**యువ ఓటర్ల నమోదు పై దృష్టి పెట్టాలి : పోలా భాస్కర్**

**తిరుపతి, మేజర్ న్యూస్ :**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం - 2024 లో భాగంగా ఓటరు జాబితాను అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, జాబితా రూపొందించడంలో చిన్న పొరపాటు కూడా జరగరాదని కమిషనర్ కళాశాల విద్య మరియు జిల్లా ఎన్నికల రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ ఆదేశించారు. గురువారం రాత్రి స్థానిక కలెక్టరేట్ లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం - 2024 లో భాగంగా వివిధ అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో , ఈఆర్ఓలతో, ఇన్ ఛార్జ్ జెసి మరియు జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ తో కలసి అబ్జర్వర్ సమావేశమయ్యారు.సమావేశంలో ఇన్ ఛార్జ్ జెసి జిల్లాలో చేపట్టిన ఎస్ ఎస్ అర్ -2024 పై బి ఎల్ లు ఇంటింటి సర్వే, ప్రతి మండలానికి స్పెషల్ ఆఫీసర్ నియామకం చేసి పర్యవేక్షణ, రాండమ్ చెకింగ్, నోటీసులు, ఆర్డర్స్ వంటివి ఇవ్వడం, మల్టీ లెవల్ చెకింగ్ చేపట్టి జాబితా రూపొందించడం జరుగు తున్నదని వివారించారు. స్వీప్ యాక్టివిటీ చేపడుతున్నామని వివారించారు.

## తుడా సెక్రటరీగా..

## వెంకట నారాయణ

# బాధ్యతలు స్వీకరణ



**తిరుపతి, మేజర్ న్యూస్ :**

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) సెక్రటరీ గా జి.వెంకట నారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, వీసీ హరికృష్ణ కు పుష్పగుచ్చం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో తుడా ఛైర్మెన్ శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతి రూరల్ ఎంపిడిఓ గా జి.వెంకట నారాయణ పదోన్నతి పై జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ గా వైఎస్సార్ కడప జిల్లా కు బదిలీపై వెళ్ళారు. తిరిగి అక్కడ నుంచి తుడా సెక్రటరీ గా బదిలీపై వచ్చారు. తుడా సిబ్బంది, పంచాయతీ అధికారులు పలువురు తుడా సెక్రటరీకి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక్కడ పనిచేస్తున్న సెక్రటరీ లక్ష్మీ మాతృ సంస్థ రిపోర్ట్ చేసుకోనున్నారు.

**క్యాట్ ఫలితాలలో**

**ఆల్ ఇండియా టాపర్లుగా నిలిచిన**

# కౌటిల్య విద్యార్థులు




**తిరుపతి మేజర్ న్యూస్ :**

దేశ వ్యాప్తంగా గురువారం విడుదల చేసిన జాతీయ స్థాయి క్యాట్ (కామన్ అడ్మిషన్ టెస్ట్) రిజల్ట్స్ లో తిరుపతి ఎమ్.ఆర్. పల్లిలో వున్న 'కౌటిల్య ఇన్స్టిట్యూట్' కి చెందిన దాదాపు 10 మంది విదార్థులు క్యాట్ లో జాతీయ స్థాయి టాప్ ర్యాంకులు సాధించారు. వీరిలో సియాద్రి చక్రధర్ కి ఆంధ్ర ప్రదేశ్ లో టాప్ స్కోర్ - 98 .63 పెర్సెన్టైల్ సాధించాడు. ఈ విద్యార్థి తిరుపతి కౌటిల్య లో క్యాట్ కోసం గత ఒక సంవత్సరంగా లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొంటున్నాడు. ఇతని తో పాటు, కౌటిల్య కి చెందిన ఎమ్.గౌరీ శంకర్ రెడ్డి కు 93.46 స్కోర్ , కులశేఖరన్ రిషి వర్ధన్ - 90.65 , కె. సాయి కిరణ్ రెడ్డి - 84 .87, సి.భవ్య శ్రీ నిషిత-84 .50, అగిరాల హేమ చంద్ర - 82 .29 స్కోర్స్ సాధించారు. వీరితో పాటు మరి కొంత మంది విద్యార్థులకు మంచి పెర్సెన్టైల్ స్కోర్స్ సాధించారు.

ఈ క్యాట్ పరీక్షను ఐ.ఐ.ఎమ్ (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ )- లక్నో చే నవంబర్ 26 , 2023న దేశ వ్యాప్తంగా 375 సెంటర్స్ లో నిర్వహించారు. 2 ,88000 (రెండు లక్షల ఎనభై ఎనిమిది వేల ) మంది విద్యార్థులు రాసారు.

## బలహీన వర్గాల అభివృద్ధి వైసిపి పార్టీ తోనే సాధ్యం

**వైసిపి నాయకులు భుపేష్ గోపీనాథ్**



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.**

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి వైసిపి పార్టీ తోనే సాధ్యం అని వైసిపి నాయకులు భుపేష్ గోపీనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం నగరం లోని స్థానిక సంతపేట నందు గల రాగి మాను సర్కుల్ నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్టింగ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజక వర్గం ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు విచ్చేశారు. ప్రధమంగా కేక్ కట్ చేసి పేదలకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు పథకాలను ఖాతాలలో నేరుగా జమ చేసే తిని ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నని రాష్ట్రం అభివృధి చెందాలంటే మరో మారు జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అనంతరం వైసిపి నాయకులు భుపేష్ మాట్లాడుతూ ప్రతి బలహీన సామాజిక వర్గానికి సముచిత స్థానం న్యాయం జరగాలంటే ప్రత్యేక కార్పొరేషన్లు అవసరమని వాటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్, కార్పొరేటర్
జ్ఞాన జగదీష్, ఇతర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# కాణిపాకం గణనాధుని సేవలో పూతలపట్టు ఎమ్మెల్యే

**ముఖ్యమంత్రి పేరుతో అర్చన,ప్రత్యేక అభిషేకం**



**ఐరాల,(మేజర్ న్యూస్ )**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము ఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్క రించుకొని పూతలపట్టు ఎమ్మెల్యే ఎం ఎస్ బాబు కాణిపాకం స్వయం భూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ని గురువారం దర్శించుకున్నా రు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి పేరుతో వినాయక స్వామికి ప్రత్యేక పూజలు,అభిషేకం,అర్చన చేసినారు. స్వామి వారి సందర్శనార్థం విచ్చేసిన ఎమ్మెల్యే కి ఆలయ సాంప్రదాయ ప్రకారం,,ఆలయ ఈవో ఎ. వెంకటే శు ,అర్చకులు, వేదపండితులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. తరువాత వారు స్వామి వారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారికి ఆలయ అశ్వరచన మండపంలో వెద పండితులచే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ఈవో చేతులు మీదుగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రాలు అందజేశారు.ఈకార్యక్రమంలో ఐరాల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పి.చంద్ర శేఖర్ రెడ్డి, ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి, కాణిపాకం సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి,ఉప సర్పంచ్,విశ్వనాధ రెడ్డి, ఆలయ సూప డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.